GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 11-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# వావిలపల్లి గ్రామంలో ప్రమాదకరంలో వాటర్ ట్యాంక్

## పెచ్చులతో తేలి ఉన్న 40 ఏళ్ల ట్యాంకు

## పలుమార్లు అధికారులకు చెప్పుకున్న ఫలితం లేదు

## ప్రమాదాన్ని అరికట్టి మరమ్మత్తులు చేయించాలని ప్రజలు

సంస్థాన్ నారాయణపుర్, మే 10(క్రైమ్ మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని వావిలపల్లి గ్రామంలో గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కి పలుమార్లు చెప్పిన ఫలితం దక్కకుండా పట్టించుకోకుండా గాలికొదిలేసిన పరిస్థితి నెలకొంది. ఈ ట్యాంకుతో ఈ క్షణాన ఎలాంటి ఇబ్బందులు కలగొచ్చని గ్రామంలో ఉన్న ప్రజలు చెప్పుకుంటున్నారు పెచ్చులుగా ఊడి ఒకేసారి ప్రమాదాన్ని కూడా అరికట్టే విధంగా ఈ ట్యాంకు



2లో

# కుల వృత్తిగా మారిన దొంగతనం.. తాళం వేసిన ఇండ్లు టార్గెట్ గా వరుస దొంగతనాలు..

+ దొంగను పట్టుకున్న నల్లగొండ పోలీసులు.. గతంలో కూడా కేసులు ఉన్నట్లు వెల్లడి..
+ వివరాలను వెల్లడించిన + జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.
+ 22 తులాల బంగారు ఆభరణాలు, కటింగ్ మిషన్ లు, సెల్ ఫోన్ స్వాధీనం..




2లో



6లో

# రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రజల రద్దీ గల ముఖ్యమైన ప్రదేశాలలో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు

# కుల వృత్తిగా మారిన దొంగతనం.. తాళం వేసిన ఇండ్లు టార్గెట్ గా వరుస దొంగతనాలు..

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ పట్టణంలో గత మూడు నెలలుగా, ఆయా కాలనీలలో గేటుకు తాళం వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు జరుగుతుండటంతో, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలుగా, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ముగ్గురు ఎస్ఐలతో ఏర్పాటు చేసారు.. ఈ క్రమంలో శనివారం ఉదయం 9 గంటలకు పాతబస్తీలోని ఒక బంగారు ఆభరణాల దుకాణం దగ్గర ఒక వ్యక్తి అనుమానాస్పదంగా, బంగారు ఆభరణాలు అమ్మడానికి రావడంతో, నమ్మదగిన సమాచారం మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది అతనిని పట్టుకున్నారు.. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, పాలడుగు నరేష్ తండ్రి లింగయ్య అనే వ్యక్తి, కొత్తపల్లి గ్రామానికి చెందిన వాడని, ఇతను చిన్నతనం నుండే దొంగతనాలకు అలవాటు పడి, తాగుడుకు, చెడు వ్యసనాలకు బానిసై, దొంగతనాలు చేస్తూ ఉంటాడని, ఇతను గతంలో 4 కేసులలో జైలుకు వెళ్లాడని, ఈ క్రమంలో బాగా అప్పులై తిరిగి తన ప్రవృత్తిని మార్చుకోకుండా దొంగతనాలు చేయడం ప్రారంభించాడని తెలిపారు.. ఈ సంవత్సరం జనవరి నుండి ఏప్రిల్ వరకు నల్లగొండ పట్టణంలో మొత్తం పది ఇండ్లలో ప్రధాన ద్వారానికి ఉన్న డోర్ హ్యాండిల్‌లను, కట్టర్ మిషన్ తో కట్ చేసి, ఇంట్లోని బీరువాలను పగలకొట్టి, హ్యాండ్ గ్లౌస్లు తొడుక్కొని బంగారు ఆభరణాలను, నగదును దొంగతనం చేసేవాడని వివరించారు.. వాటితో వచ్చిన డబ్బులను తాగుడుకు, చెడు వ్యసనాలకు ఖర్చు చేసేవాడని, ఇతనిపై వన్ టౌన్ లో 8 కేసులు,




టూ టౌన్ లో ఒక కేసు , రూరల్ లో ఒక కేసు చొప్పున కేసులు నమోదు కాగా, ఇతని నుండి 22 తులాల బంగారు ఆభరణాలు, రెండు కటింగ్ మిషన్లను, ఒక జత గ్లౌస్లను సీజ్ చేసినట్లు తెలిపారు.. ఇట్టి కేసును డీఎస్పీ కె.శివరాంరెడ్డి పర్యవేక్షణలో, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్సైలు సైదులు, సందీప్, గోపాల్ రావు, సిబ్బంది వెంకన్న, వెంకట్ నారాయణ, రబ్బానీ, లింగా రెడ్డి, షకీల్, శ్రీకాంత్, సైదులు, కృష్ణ, అంజద్ లు కలిసి నిందితున్ని పట్టుబడి చేసినందుకు గాను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వారిని అభినందించారు.

# ఘనంగా విజయసేనారెడ్డి 34వ వర్ధంతి

**రావులపల్లి అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు**

**రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్**

**క్రైమ్ మిర్రర్ తుంగతుర్తి :** తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పోటీ అభ్యర్థి కేతిరెడ్డి విజయసేనారెడ్డి 34వ వర్ధంతి వేడుకలు ఆయన సతీమణి కేతిరెడ్డి సుజనా రెడ్డి , కుమార్తెలు అడ్ల శ్రీదేవి, నల్ల శ్రీలక్ష్మి సూచనలతో పోలేపాక రామచంద్రు మరియు రావుల పెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం రావులపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజయసేనారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికీ విజయసేనారెడ్డి ఈ గ్రామానికి మంచినీటి సౌకర్యం రోడ్లు, రోడ్లు, ఎస్సీ కాలనీలో 150 ఇండ్లను నిర్మించి ఘనత ఇంద్రసేనారెడ్డిది అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకుంట్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు, నన్నే బోయిన సుధాకర్, భూతం లింగయ్య, చింతకుంట్ల నగేష్, వీరన్న, ఐత వెంకన్న, లింగయ్య, రామ్మూర్తి,రవి, చింతకుంట్ల చింతయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విజయసేనారెడ్డి అభిమానులు మహిళలు పాల్గొన్నారు.





## వావిలపల్లి గ్రామంలో ప్రమాదకరంలో వాటర్ ట్యాంక్

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదాన్ని పొంచి ఉన్నదని తక్షణమే అధికారులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాటర్ ట్యాంక్ నుండి ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా మరమ్మతులు చేయించి ప్రస్తుత ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాదాన్ని అరికట్టిన వారవుతారని వేడుకుంటున్నారు.

**వావిలపల్లి మాజీ ఎంపీటీసీ ఆత్కూరి రాములు**

ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వాటర్ ట్యాంకు నిర్మాణానికి తక్షణమే అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో పురాతనమైన వాటర్ ట్యాంకు శిథిలావస్థని పరిగణంలోకి తీసుకొని తక్షణమే మరమ్మతులు చేయించి నూతన వరవడిగా నిర్మాణం చేయాలని కోరుతున్నాము. గతంలో పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఫలితం దక్కలేదు ప్రస్తుత ఎమ్మెల్యే నూతన థాంక్యూ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలి

## నాగజాతి అనబడే దళిత మూలాల ప్రస్తావనే నాగస్వర్వం

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్) మే 10:** నాగజాతి అనబడే దళిత మూలాలను ప్రస్తావిస్తూ కోయికోటేశ్వరరావు రాసిన 'నాగస్వరం' కవితాసంపుట్టి ఆవిష్కరణ సభ భాషువ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో పగిడిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సి గోరటి వెంకన్న కవివిమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య నూ ఇరా విద్యాసంస్థల అధినేత ఐ.విరమణారావు తదితరులు పాల్గొని ప్రపంగించారు. కవిగా కోయికోటేశ్వరావు దళిత బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్య పరిచేదే కవిత్వమని అన కవిత్వంద్వారా దళిత జాతనాన్ని సమాజానికి ఎరుకపంచిన కోటేశ్వర్రావును అభినందించారు ప్రస్తుత సమాజానికి ఇటువంటి కవిత్వమే కావాలని వక్తలు ఈ సందర్భంగా ప్రస్తావించారు! ఈ కార్యక్రమంలో పాషా కిన్నెర వెంకటేశ్వర్లు, కాకి భాస్కర్. కొపినెట్టిసురేష్, కళాకారులు, జాన్, పాగి వెంకన్న పాల్లన్నారు



# దశ దినకర్మలకు ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు బెల్లి కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మృతుడి దశ దినకర్మలకు బీఆర్ఎస్ నాయకులు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించి దశదినకర్మలకు ఖర్చుల నిమిత్తం జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పంపించిన రూ.20,000 నగదును ఆర్థిక సాయంగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుదుముల లక్ష్మీ నారాయణ,పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్,జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు,తాటి కృష్ణ,తుమ్మ మల్లారెడ్డి,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,బీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు కుర్బన్ అలీ, మేడారం మాజీ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్,మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, తిమ్మాపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు యాగ్గడి అర్జున్,మండల యూత్ నాయకులు గౌని రమేష్,మండల నాయకులు పూజారి శ్రీనివాస్, దంతనపల్లి నరేందర్, అల్లే జనార్దన్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,తిమ్మాపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలి



మాల మహానాడు మండల అధ్యక్షులు జువ్వి నరసింహ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** పివి రావు ఆశయ సాధన కోసం మాలలు కృషి చేయాలని మాల మహానాడు చౌటుప్పల మండల అధ్యక్షులు జువ్వి నరసింహ కోరారు. మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పివి రావు 73వ జయంతిని శనివారం చౌటుప్పల్ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ముందు పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వి నరసింహ మాట్లాడుతూ... జీవితాంతం మాలల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నేత పివి రావు అని కొనియాడారు. రాజ్యాంగ విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తే పివి రావు నాయకత్వం లో అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. మాలల కోసం పివి రావు ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి సంగం నర్సింగరావు, నాయకులు జువ్వి రఘుపతి, కట్ట శంకరయ్య, గోలి స్వామి నామ బాలరాజు, జువ్వి శివ, వల్లబోతు భాస్కర్, సుంకరి హరినాథ్, మన్నే కుమారస్వామి, నామ సురేష్, ఈసం మహేష్, అనిమల్ల యాదయ్య, కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**- భారత సైన్యానికి వందనం... దేశ భద్రతలో సైనికుల పాత్ర అమూల్యం**

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆపరేషన్ సింధూర్ కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ పై ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా పూర్వం రామాయణంలో హనుమంతుడు విజయానికి సాంకేతంగా నిలిచాడు అందుకనే భారత సైన్యానికి విజయం సాంకేతం వెల్లాలని సంఘీభావం తెలుపుతూ గుండాల మండలం మరిపడిగా గ్రామంలో భారత సైన్యానికి విజయ సాంకేతం వెల్లాలని తెలుపుతూ ఈరోజు మరిపడిగా గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ ఆలయంలో ఆంజనేయ స్వామికి హనుమాన్ మాల ధారణ స్వాములు మాజీ సర్పంచ్ దుంపల శ్రీను స్వామి ఆధ్వర్యంలో గురుస్వామి బండారి సుభాష్ హనుమాన్ స్వాములు హనుమాన్ విగ్రహానికి సింధూరం వేసి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి భారతసైన్యం విజయం సాధించాలని పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని పూజలు చేశారు

**ఆపరేషన్ సింధూరు వందనం**

పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ మెరుపు దాడులు నిర్వహించడం దేశం గర్వించదగ్గ విషయమని వారు అన్నారు భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూరు కీలకమైన చర్యగా పేర్కొన్నారు ఉగ్ర స్థావరాలపై దాడులు దేశ ప్రజలకు భద్రతకు భరోసా ఇచ్చాయని అన్నారు భవిష్యత్తులో భారత్ వైపు చూడాలంటే శత్రు దేశాలు వెనుకాడేలా మన సైన్యం చూపించిన ధైర్యం గొప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శంకరచారీ రామాచారి హనుమాన్ మాలధార స్వాములు గురుస్వామి బండారి సుభాష్ మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ దొంతి నరసింహారెడ్డి శ్యామల ఉప్పలయ్య సింగారం సొమ్మల్లు ఉడుత యాకన్నా తేరాల మహేందర్ పసునూరి సోమనారాయణ రెడ్డి రాజుల క్రాంతి వంగరి సతీష్ లింగంపల్లి పరుశరాములు గూడెపు తేజ పరుశరాములు లింగంపల్లి మహేష్ జేరిపోతుల వెంకటేష్ నరసింహులు మనీ మధు తదితరులు పాల్గొన్నారు

# వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మండల విద్యాధికారి -గోలి శ్రీనివాసులు**



**సంస్థాన్ నారాయణపుర్, క్రైమ్ మిర్రర్:** ఈనెల 15వ తేదీ నుండి 15 రోజులపాటు ఆరవ తరగతి నుండి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపుర్ మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ అవుట్ డోర్ క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం విభాగంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనే విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్వేల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుట్టపాక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణపుర్ ప్రధానోపాధ్యాయులను సంప్రదించి ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామానికి చెందిన అందుగుల చిన్న సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు మృతదేహానికి నివాళులర్పించారు.. ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాజుల స్వామి గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి గౌడ్,ముంత యాదగిరి గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీయాస్ బ్యూటీ అకాడమీలో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** ఈనెల 12, 13, 14 తేదీలలో శ్రీయాస్ బ్యూటీ అకాడమీ, బోయిన్‌పల్లి బ్రాంచ్ లో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్ కార్యక్రమం ఉంటుందని అకాడమీ సీఈఓ శ్రీలత గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలత గౌడ్ మాట్లాడుతూ సమయం ఉదయం గం. 11 నుంచి మధ్యాహ్నం గం. 2 వరకు వర్క్ షాప్ ఉంటుందని, ట్రైనింగ్ తీసుకున్న వారికి సర్టిఫికేట్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు 3 నెలల ఇంటర్న్‌షిప్ మణికొండ, సుచిత్రా, కొంపల్లి, బోయిన్‌పల్లి బ్రాంచ్‌లలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. చివరి నమోదు మే 11 వ తేదీ వరకు అని తెలియజేశారు. స్థలాలు పరిమితంగా ఉన్నాయని, ఇప్పుడే రిజిస్టర్ చేసుకోండని శ్రీలత గౌడ్ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ ను (9989610703) సంప్రదించాలని కోరారు.



## ఆపరేషన్ సింధూర్'' లో భారత సైన్యానికి విజయం చేకూర్చాలంటూ మత్స్యాద్రిలో ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో ధైర్యముగా పోరాడుతుండగా వారికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు భారత సైన్యానికి విజయం చేకూర్చాలంటూ శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ హత్నూర మండల అధ్యక్షుడిగా నాగప్రభు గౌడ్ తిరిగి ఎన్నిక

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 09:** శుక్రవారం నాడు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో హత్నూర మండల అధ్యక్షుడిగా నాగప్రభు గౌడ్ కి నియామక పత్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ.. మరోసారి మండల అధ్యక్షుడిగా నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి, మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దస్ మల్లేష్ గౌడ్ కి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ యాదవ్ కి, రఘువీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిట్ల మహేష్, చంద్రం గౌడ్, రాజేష్, కుమార్, హనుమంతు, రామ్ రెడ్డి, బిజెపి నాయకులు నగేష్ గౌడ్, పాల్గొన్నారు.

## మీసేవ నూతన కార్యవర్గం ఎన్నిక

**మద్దూర్ మే 10 :** తెలంగాణ మీసేవ ఫెడరేషన్ నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు బైరశంకర్, జనరల్ సెక్రెటరీ మొహిద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మాడ్రన్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ హాజరై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా మీసేవ ఫెడరేషన్ అధ్యక్షులుగా కె వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం శంకర్, కంరుద్దీన్, జనరల్ సెక్రెటరీగా ఇమ్రాన్ ఖాన్, జాయింట్ సెక్రటరీగా కరుణానిధి, బి రవి, కోశాధికారిగా రమేష్,జాయింట్ కోశాధికారిగా యం డి ఖాసీం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమూద్ అన్సారి, లీగల్ అడ్వైజర్ గా ఆర్ భీమరాజ్, ఉమెన్ వివిఎల్ఈ కోఆర్డినేటర్ శ్రీలత, వాణిశ్రీ మీడియా ఇన్చార్జ్ ఎన్ ఎన్ నాయుడు తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జాహంగీర్,ప్రకాష్, అనిల్, వెంకట్ రామన్న, హనుమంతు, అంజి, బి చంద్రశేఖర్, మురళి, బాలకృష్ణ, గంగాధర్,ఏ రాజు, రామచంద్రయ్య, వై కృష్ణ తదితర సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులను నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు.

# సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతన బూత్ కమిటీల ఎన్నిక



**సంస్థాన్ నారాయణపూర్, మే 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలోని 5 బూత్ లకు బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నూతన బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. 83వ బూత్ అధ్యక్షులుగా కట్టెల మల్లేష్ ,84వ బూత్ అధ్యక్షులుగా బూస ఆంజనేయులు గుప్త, 86వ బూత్ అధ్యక్షులుగా కేసాని జైపాల్ యాదవ్,87వ బూత్ అధ్యక్షులుగా పసుల రాజుగౌడ్,88వ బూత్ అధ్యక్షులుగా ఎల్లంకి యాదగిరి గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కాగా 85వ బూత్ అధ్యక్షులుగా కట్కూరి లింగస్వామి గౌడ్ ని ఇదివరకే ఎన్నుకోవడం జరిగింది. తధనంతరం నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నకోబడిన బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మా బూత్ లలో భారతీయ జనతా పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర నర్సింహా గౌడ్,బండమీది కిరణ్ ముదిరాజ్,గుండె మల్లేష్ యాదవ్, బూస శ్రీనివాస్ గుప్త,వీరమళ్ళ నర్సింహా గౌడ్, బాలగోని యాదయ్య ,ఎల్లంకి శ్రీనివాస్ గౌడ్,గుండె జంగయ్య యాదవ్ ఎల్లంకి శ్రీకాంత్ గౌడ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలానగర్ సీఐ నరసింహ రాజుకి శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు

**బాలానగర్, (క్రైమ్ మిర్రర్):** : ప్రజల చేత మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్న ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ను కూకట్ పల్లి నియోజకవర్గం ఐయన్ టియుసి అధ్యక్షులు కర్క నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే తో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ 10 మంది పోలీసు అధికారుల్లో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహరాజు ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మాత్రం బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు మొదటి స్థానంలో నిలిచారు. మూడు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న పోలీసు స్టేషన్ అధికారుల గురించి వచ్చిన పనితీరును, ఫీడ్ బ్యాక్ లను గత ఎనిమిది నెలల కాలంలో



బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ప్రజల నుండి ఉత్తమమైన మన్ననలు పొందడంలో మొట్టమొదటి స్థానంలో నిలిచినట్లు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో హెచ్.ఎ.డ.భ్యు యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ బాబు, వైసెప్రెసిడెంట్ కుతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం





**కోదాడ మే 10 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ఏంచేసియున్న శ్రీ దూళ్ళగడ్డ బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయ ఆవరణలో సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ వేడుకలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ నల్లజాల జగన్నాథం మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆదివారం జరిగే బాల ఉగ్ర నరసింహ స్వామి కళ్యాణానికి కోదాడ ప్రాంతం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి కృపకు పార్థులు కావాలని తెలిపారు అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

# కూకట్‌పల్లిలో అక్రమ వలసదారులపై బీజేపీ నేతల వినతిపత్రం

**కూకట్ పల్లి, మే 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివసిస్తూ, నకిలీ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై బీజేపీ నేతలు పోలీసులకు వినతిపత్రం అందించారు. జాతీయ భద్రతకు ఈ పరిస్థితి ముప్పుగా మారుతున్నదని వారు అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నాయకత్వంలో బీజేపీ ప్రతినిధుల బృందం కూకట్‌పల్లి సీఐను కలిసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ గళం వినిపించాల్సిన సమయం ఇదేనని "ఉగ్రవాదం మానవతకు విరుద్ధమైన నేరం. దేశ భద్రత, ప్రజల శాంతి, అభివృద్ధికి ఇది పెద్ద అడ్డంకి. మనం ఐక్యంగా నిలబడి ఉగ్రవాదాన్ని శాసించి, సమాజాన్ని శాంతియుతంగా తీర్చిదిద్దాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ సోదాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే

- నోటీసులు లేకుండా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో సోదా చేయడాన్ని ఖండించిన జర్నలిస్ట్ లు
- కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్ట్ సంఘాల నాయకుల నిరసన

**కూకట్ పల్లి, మే 10 (క్రైమ్ మిర్రర్) :** ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎలాంటి నోటీసులు లేకుండా "సాక్షి" దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంఘం నాయకులు ఖండించారు. కెపిహెచ్బి కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ సోధాలు చేయడమే అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వాలే బాధ్యతగా ఉండాలని, కక్షపూరితంగా దాడి చేయడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తీరుకు ప్రజలను, జర్నలిస్ట్ లను చైతన్యపరిచి మరో ఉద్యమం చేసి జర్నలిస్టుల సంఘాల హక్కులను కాపాడుకుంటామని ఐ జేయు నాయకుడు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్ అన్నారు.


### ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా..?

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా అని సాక్షి దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జ్ పరమేశ్ అన్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్, స్కాం లు, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం ఇలా ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం, భయపెట్టడం సాక్షి గొంతు నొక్కే ప్రయత్నం అని అన్నారు.



### రాజకీయ కక్ష సాధింపు లో జర్నలిస్టుల ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని దానిని నొక్కిపెట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జర్నలిస్టుల ఇంటిపై పోలీసులు వెళ్లడం ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే విద్యార్థి సంఘాలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్ కె. దయ సాగర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాహుల్, నాగరాజు, ప్రవీణ్, జై కుమార్ , సాగర్ రెడ్డి, రాము, నవీన్, రమేష్, రాకేష్, కుల్ల రాజు, నరసింహ రావు, వెంకటేష్, రామారావు, హరి కృష్ణ, మారుతి సాగర్, పలు పార్టీ ల నాయకులు ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, శివా రెడ్డి, జొన్నల శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దిలీఫ్, అశోక్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపూర్,మే 10(క్రైమ్ మిర్రర్):** మునుగోడు మండలం కోతులారం గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ కేదారేశ్వర స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి తో సన్మానం చేశారు. ఐలయ్య యాదవ్ తో పాటు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణడీసీసీ కార్యదర్శి నోముల మాధవరెడ్డి,డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్,నెట్టు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

**కూకట్ పల్లి, మే 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పేద ప్రజలకు పార్టీ తరపున ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ 114 డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కెపిహెచ్బి కాలనీ ఏడో పేస్ లోని బాస్కెట్ బాల్ గ్రౌండ్ లో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ వైద్య శిబిర నిర్వాహకులు రంగ, నితీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, పొదుగు అప్పారావు, అరవింద్ రెడ్డి, రంగస్వామిలను అభినందించారు. భవిష్యత్తులోనూ పార్టీ నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, మేకల మైఖేల్, అంజిబాబు, రమణ దితరులు పాల్గొన్నారు.



# టాడ్ ఏరోస్పేస్ పాస్టనర్ కంపెనీ పై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**బాలానగర్, మే 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఏరియాలోని టాడ్ ఏరోస్పేస్ పాస్టనర్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని మోకాళ్ళ మీద నిలబడి కార్మికులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత 25రోజులుగా కార్మికులు పరిశ్రమ గెట్ ముందు కూర్చుని నిరసన లు చేస్తుంటే ఏమి పట్టనట్లు ఉండటం సరైనది కాదని అన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యం మాకు మా హక్కులు కావాలని యూనియన్ పెడితే కార్మికులను పనుల నుండి తీసేసే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహించారు.ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని బేషజలకు వెళ్లకుండా కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. లేని పక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమార్, రహీమ్, గణేష్, బాబారావు, వినేష్, సత్యనారాయణ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 20న కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం
- కూకట్ పల్లి సిపిఐ కార్యదర్శి జి. కృష్ణ




**బాలానగర్, మే 10 (క్రైమ్ మిర్రర్) :** కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కూకట్ పల్లి సిపిఐ కార్యదర్శి జి. కృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం బాలానగర్ మండలం సిపిఐ మహాసభ మండల కార్యదర్శి, భవన నిర్మాణ ఏఐటియుసి కార్మిక సంఘం మండల కార్యదర్శి కె మనోహర్, అధ్యక్షులు ఎం దావీద్ జి రాములు, ఉమాదేవి తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని కోరారు. వందేళ్లుగా సిపిఐ ప్రజల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. ఇంతటి ఘన చరిత్ర మరే పార్టీకి లేదన్నారు. 11ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుం దన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, జీతం పెంచమని అడిగే హక్కు లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. దేశంలో కార్పొరేట్ యాజమాన్యాలకు తొత్తుగా మారి, కార్మిక హక్కులు హరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు మండల స్థాయిలో పోరాటాలు చేసేందుకు ప్రజలను సిద్ధంచేయాలని పార్టీ నాయకులు, కార్య కర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రహీమ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్ జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపూర్, మే10(క్రైమ్ మిర్రర్) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ జన్మదిన వేడుకలను మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేయడం జరిగింది. అనంతరం రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో జీవిత కాలం సుఖ సంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ వేడుకల్లో యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్,పత్రిక విలేకరి డాక్టర్ దువ్వ నవీన్ పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం..!

- మోమిన్ పేట్ సీఐ వెంకట్...!
- నవాబ్ పేటలో వాహనాలు తనిఖీ చేసిన సీఐ...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారించవచ్చని మోమిన్ పేట్ సర్కిల్ సీఐ వెంకట్ అన్నారు. శనివారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఆర్కతల ఎక్స్ రోడ్డు వద్ద నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్,సిబ్బందితో కలిసి మోమిన్ పేట్ సర్కిల్ సీఐ వెంకట్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ మాట్లాడుతూ మద్యం తాగి,ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు కార్లు,తదితర వాహన దారులు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్, పీఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు



# రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రజల రద్దీ గల ముఖ్యమైన ప్రదేశాలలో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ :** భారత సరిహద్దు లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ గారి ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ గారి పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో గల గోదావరిఖని బస్టాండ్ , మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జీఎం ఆఫీస్, గౌరవ కోర్ట్ పరిసరాలు మరియు ముఖ్యంగా ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్ మరియు డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరియు పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో గోదావరిఖని ఏసిపి మరియు ఇన్స్పెక్టర్ గారు స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏసీపీ తెలిపారు. ఇట్టి తనిఖీ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు భూమేష్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



# మల్లూరు బ్రహ్మోత్సవ ఉత్సవ కమిటీ చైర్మన్ కి సన్మానం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని మల్లూరు శ్రీ హేమచల లక్ష్మినరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇటీవల లక్ష్మి నరసింహస్వామి జాతర ఉత్సవ కమిటీని ఎన్నిక చేశారు.ఎన్నికల్లో భాగంగా జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన ఎర్రంగారి సురేష్ని శనివారం మండల వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ అధ్య క్షుడు కటుకూరి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు చెట్టుపల్లి స్నేహ కుమార్, ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు జానపట్ల జయరాజు సభ్యులు ఈసంపల్లి సురేందర్, ఉగ్గమల్ల గణేష్, గద్దం ప్రశాంత్, బోడ ప్రవీణ్,పొల్లూరి సంతోష్, అజరుద్దీన్ పాల్గొన్నారు.

# సంగమేశ్వర సిరామిక్స్ టైల్స్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం నగరం 6 వ డివిజన్ లోని ఖానాపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సంగమేశ్వర సిరామిక్స్ టైల్స్ షాపు ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ షాప్ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం కుండలలో స్వచ్ఛందంగా నీరు పోస్తున్న సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** వారం రోజుల క్రితం శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో స్వర్గీయ ఎం. నరసింహ స్వామి( సీనియర్ పాత్రికేయులు) స్వర్గీయ మొనాచారి జ్ఞాపకార్థం శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా ప్రతిరోజు నీటి సరఫరా చేసే వ్యక్తి శనివారం లేనందున సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు స్వయంగా తాగునీటిని ఆటో లో రైల్వే స్టేషన్ వద్దకు తీసుకెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన కుండలలో స్వయంగా నీటిని పోశారు. ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందాలనే ఉద్దేశంతో రైల్వేస్టేషన్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని నరేష్ కుమార్ తెలిపారు.





## అల్కాపూర్‌లో బీఆర్ఎస్ గుడ్ మార్నింగ్ మణికొండ

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట శనివారం నెక్నాంపూర్ పరిధిలోని అల్కాపూర్ రోడ్ నెంబర్ 1,2 పరిసర ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉందని పరిణామంగా పరికరాలన్నీ దెబ్బతింటున్నవని, పేరుకు మాత్రం వీధి దీపాలు ఉన్నా వెలగడం లేదన్నారు. మొదలే ఎండాకాలం అందులో మంచినీటి సరఫరా నామ మాత్రమని, అందున వచ్చే బిల్లు మాత్రం తగ్గడం లేదని పరిష్కారంగ కొంత మంది ఉన్న కనెక్షన్ కాస్తా తీయించుకుంటున్నారన్నారు. కోర్టు మెట్లెక్కి కట్టిన రిజర్వాయర్‌లను వాడుకోవడం చేతకాని జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని పిల్లలు, మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. వీధులు శుభ్రపరచడం నామమాత్రంగా కొనసాగిస్తున్నారన్నారు. ఫలితంగా చెత్తచెదారం పేరుకుపోయి దోమల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నామన్నారు. సంబంధిత అధికారులు సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్, షేక్ ఆరిఫ్, మహ్మద్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి తదితరులున్నారు.

## ది సిటిజన్స్ కౌన్సిల్ ద్వారా భారత త్రివిధ దళాలకు సంఘీభావం

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఉగ్రదాడులను నిరసిస్తు ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలపుతూ మణికొండలో ర్యాలీ చేపట్టారు. ఉగ్రవాద చర్యలు మొదలుపెట్టి పిరికి పంథలుగా పాకిస్తానీలు జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో అమాయకులపై చేసిన దాడికి ప్రతీచర్యగా మాత్రమే ఆపరేషన్ సింధూర్ పేరిట భారత దేశ త్రివిధ దళాలు పాకిస్తాన్‌లోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్ద సంఖ్యలో అంతమొందించిందని భారత సైన్యానికి అభినందనలు తెలుపుతూ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టడం పట్ల భారతదేశ ప్రజలంతా గర్వపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం దులిపాల, సంస్థ కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణరావు, మహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 10:** మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సమీక్ష నిర్వహించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ), కుందూరు జయవీర్ రెడ్డి (నాగార్జునసాగర్) పాల్గొన్నారు. నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన భూసేకరణ పూర్తయ్యిందని పేర్కొన్న కలెక్టర్, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పేపర్ నోటిఫికేషన్ ఇప్పటికే జారీ అయిన నేపథ్యంలో భూసేకరణకు సంబంధించిన బిల్లుల చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే విద్యుత్ ఛార్జీలపై ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. నిడమనూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని సరఫరా చేయడం, నిడమనూరు ట్యాంకుకు ఓటి ద్వారా నీళ్లు నింపేందుకు ప్రణాళిక రూపొందించేందుకు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని దున్నపోతులగండి, బొత్తలపాలెం, వీర్లపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ ఇప్పటికే పూర్తయినందున తదుపరి దశలను వెంటనే



ప్రారంభించాలని ఆమె పేర్కొన్నారు. అలాగే మిగిలిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల భూసేకరణను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న ఎత్తిపోతల పథకాల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షా సమావేశంలో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇరిగేషన్ ఎస్ఈ మల్లికార్జున్, ఈఈ కరుణాకర్, డీఈ కేశవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదులకు అడ్డా అని మరోసారి నిరూపించుకుంది

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత త్రివిధ దళాల సారథ్యంలో చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బడంగ్ పేట్ అంబేద్కర్ విగ్రహం నుండి బాలాపూర్ చౌరస్తా వరకు జరిగిన సైనిక సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రభుత్వం నిర్వహించిన సైనిక వైమానిక దాడులను స్వాగతిస్తున్నామని, ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్థాన్ జరిపిన దాడుల్లో దేశ రక్షణకై అమరుడైన జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వీరుడా నీకు వందనమని అన్నారు. భారత్ ఆర్మీ కొట్టిన దెబ్బకు కుప్పకూలిన పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ, యుద్ధానికి కాలు దువ్వుతున్నది పాక్ ప్రభుత్వం కాదని, ఎందుకంటే వారి పరిస్థితి మీద అక్కడి ప్రభుత్వానికి ఒక అంచనా ఉందని, పాకిస్తాన్ మిలిటరీ అక్కడి ప్రభుత్వం మాట కంటే ఉగ్ర సంస్థలకు ఎక్కువ విలువ ఇస్తుందని, వారితో కలిసి పని చేస్తుంది ఆపరేషన్ సింధూర్ లో



మరణించిన ఉగ్రవాదుల అంతక్రియలకు పాక్ మిలిటరీ హాజరయిన విషయాన్ని ప్రపంచ దేశాల ముందు తీసుకెళ్లి మన దేశం విజయం సాధించిందని, పాకిస్తాన్ ఉగ్రవాదులకు అడ్డా అని మరోసారి నిరూపించిందని తెలిపారు. ఈ సైనిక సంఘీభావ ర్యాలీలో మహేశ్వరం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, ప్రజలు, ముఖ్యంగా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు.

# కేదారేశ్వరస్వామి ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

### పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే

### అతిథులను సన్మానించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** భారత్ తరుపున పాక్ పై యుద్ధం చేస్తున్న భారత సైన్యానికి భగవంతుని కృపతో విజయం పొందాలని పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మునుగోడు మండల పరిధిలోని కోతులారం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి ఆలయ తృతీయ బ్రహ్మోత్సవములో ఆలయ చైర్మన్ బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 400 ఏండ్ల చరిత్ర కల్గిన శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి పూరాతన ఆలయంలో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు..దేశం కోసం పాక్ తో యుద్ధం చేస్తున్న సైనిక దళానికి మనో ధైర్యాన్ని కల్పించి, వారికి



విజయం సిద్దించాలని కోరారు.. భవిష్యత్తులో ఈ ఆలయం తెలంగాణలోనే దివ్య క్షేత్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అతిథులను ఆలయ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు..టీపీసీసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమనపల్లి సైదులు,వట్టికోటి శేఖర్,గ్రామస్థులు ,ఆలయ కమిటీ సభ్యులు,తెలిపారు..




# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక సీఐటీయూ నాయకులు, కార్మికులతో జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు వచ్చిందన్నారు. ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందన్నారు. వలస కార్మికుల శ్రమను కంపెనీ యజమాన్యాలు దోచుకుంటున్నారన్నారు. దేశ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, బ్యాంకు ఫెడరేషన్లు అందరూ ఏకమై దేశవ్యాప్త సమ్మెను చేస్తున్నారని అన్నారు. ఈ దేశంలో సంపాదన సష్టించేది కార్మికులే అని కానీ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేస్తున్నారన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య, సునీత, స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య, ఈ.నర్సింహ్మ, టి.నర్సింహ్మ, ఎల్లేష్, బుగ్గ రాములు, ప్రవీణ్, పెంటయ్య, ఎల్లయ్య, రాములు, బుట్టి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్‌లో తిరంగా యాత్రకు ఏర్పాట్లు

## ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొంటున్న భారత సైనికులకు సంఘీభావంగా ఆదివారం నిర్వహణ

**గండిపేట్: ( క్రైమ్ మిర్రర్):** తెహెల్గాం ప్రాంతంలో ఇటీవల ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు దేశవ్యాప్తంగా మద్దతు వెల్లువెత్తుతోంది. ఇందులో భాగంగా కాటేదాన్ డివిజన్‌లో భారత సైనికులకు సంఘీభావంగా ఆదివారం ఉదయం తిరంగా యాత్ర నిర్వహించనున్నారు. డివిజన్ సీనియర్ నాయకుడు ఆడికే జనార్ధన్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ యాత్ర ఆదివారం ఉదయం 8:30 గంటలకు కాటేదాన్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమవుతుంది. జాతీయ జెండాలు చేతబూని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. భారత సైనికులు దేశం కోసం ప్రాణాలుపణంగా పోరాడుతున్నారు. వారికి మద్దతు తెలుపుతూ ప్రతి ఒక్కరు ఈ యాత్రలో పాల్గొనాలి అని జనార్ధన్ పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, హిందూ సోదరులు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, హాజరుకానున్నారు. కార్యక్రమంలో విద్యార్థుల జాతీయ గీతాల గానం, యువత దేశభక్తి నినాదాలు తదితర కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్ర దేశభక్తిని ప్రతిబింబించే దృఢ సంకల్పానికి చిహ్నంగా నిలుస్తుందని, ప్రజల మద్దతుతో మరింత శక్తివంతంగా జరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో వీర జవాన్లకు నివాళులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** వీర జవాన్ల సేవలు ఎంతో గొప్పవని వారు దేశం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారని రాష్ట్ర సీఐటీయూ ఉపాధ్యక్షులు భూపాల్, సహాయ కార్యదర్శి కూరపాటి రమేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రమోహన్‌లు అన్నారు. శనివారం కాటేదాన్‌లో సీఐటీయూ నాయకులు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. ఇండియా పాకిస్థాన్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లు మురళీనాయక్, సచిన్ యాదవ్‌లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారతదేశంపైకి ఉసిగొల్పుతుందని ఆ ఉగ్రవాదాన్ని భారత సైనికులు దఢ సంకల్పంతో గట్టిగా ఎదుర్కొంటున్నారన్నారు. ఇండియా, పాకిస్థాన్ యుద్ధంలో వీర జవాన్లు అమరులయ్యారని పాకిస్థాన్ దుశ్చర్యలను వ్యతిరేకించాలని ప్రపంచ దేశాలు పాకిస్థాన్‌ను వ్యతిరేకించి భారతదేశానికి మద్దతుగా ఉండాలన్నారు. ఉగ్రవాదంపై పోరాటం చేస్తున్న భారత దేశానికి మద్దతుగా నిలిచి పాకిస్థాన్ దుశ్చర్యలను వ్యతిరేకించాలని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల త్యాగం చాలా గొప్పదని అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను గుర్తించి ఉగ్రవాదాన్ని మట్టి




పెట్టకుండా దుర్మార్గంగా భారతదేశంపై విరుచుకుపడడం దుర్మార్గంగా భారతదేశంపై విరుచుకుపడడం దుర్మార్గమన్నారు. రెండు దేశాలు శాంతి చర్చలు జరుపుకోని సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య, స్వప్న, సునీత, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లేష్, నర్సింహ్మ, ఎల్లయ్య, పెంటయ్య, రాములు, బాలరాజు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత కె.పవన్ కుమార్ జన్మదిన వేడుకలు

**దేశ రక్షణ లో మన ఆర్మీ సేన చేస్తున్న త్యాగం వెల కట్టలేని**

**అపరేషన్ సిందూర్1,2 తో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని స్పష్టం**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే10:** అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బిఎస్పి పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కె.పవన్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం నాడు తన స్వగ్రామంలో లో ఘనంగా నిర్వహించారు. ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సామాజిక ఉద్యమ నాయకులు మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొని కేకు కట్ చేసి శాలువతో సత్కరించి మిఠాయి తిని పించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు ఒకరి కి మరొకరు మిఠాయి తినిపించుకొని పవన్ కి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారత దేశ రాజ్యాంగం ప్రమాదంలో ఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. దేశంలో పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో దేశ పౌరులు జాగ్రత్త ఉండాలని అన్నారు. దేశ రక్షణలో మన ఆర్మీ సేన చేస్తున్న త్యాగం వెల కట్టలేనిదని కొనియాడారు.



ముష్కరులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని భారత్ తొ సంప్రదింపులు చేసి యుద్ధం జరుగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అపరేషన్ సిందూర్1,2 తొ దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పవన్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు స్నేహితులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో తనిఖీలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ :** భారత సరిహద్దు లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి %ణజా,ూ%. కరుణాకర్ గారి పర్యవేక్షణలో సబ్ డివిజన్ సిబ్బందితో పెద్దపల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్ ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్



టీమ్ మరియు డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరియు పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇట్టి తనిఖీ లలో %ణజా% గారి వెంట పెద్దపల్లి కృష్ణ, పెద్దపల్లి ప్రవీణ్ కుమార్, %ూ×ం% లక్ష్మణ్ రావు, మల్లేష్, మధుకర్, నరేష్ బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..